ఉల్లాసంగా.. ఉత్సాహంగా పారా అథ్లెటిక్స్

పారా అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

■ జేఎన్ఎస్‌లో ప్రారంభం ■ పాల్గొన్న దివ్యాంగులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 27: తెలంగాణ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 6వ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. దివ్యాంగులకు 100, 200, 400, 800, 1500, 5వేల మీటర్స్ రన్నింగ్, షాట్ పుట్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్ పోటీలు నిర్వహించారు. ఇందులో 350 మంది పాల్గొన్నారని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రటరీ గాడిపెల్లి ప్రశాంత్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారిని గోవా రాష్ట్రం పనాజీలో జరిగే 22వ జాతీయ పారా క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగ క్రీడాకారుల్లో మనోధైర్యాన్ని, ఆలోచనాశక్తి చూసి తాను ఆశ్చర్యానికి గురైనట్లు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు అన్నివిధాలా సహకరిస్తామని చెప్పారు. హనుమకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ బాషా షేక్, క్రైమ్ డీసీపీ మురళీధర్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్‌కుమార్ నాయక్, ద్రోణాచారి అవార్డు గ్రహీత, భారత జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపూరి రమేశ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మమ్మద్ అజీజ్‌ఖాన్, సెక్రటరీ సారంగపాణి, సామాజిక సేవకులు అనితారెడ్డి, డాక్టర్ వెంకట్రామిరెడ్డి, ప్రొఫెసర్ పద్మ పాల్గొన్నారు. ఆసియా పారా అథ్లెటిక్స్ 400 మీటర్ల విభాగంలో స్వర్ణం సాధించిన జీవన్ జే దీప్తి, ఇతర ఇంటర్నేషనల్ క్రీడాకారులను ఎమ్మెల్యే నాయిని ఘనంగా సత్కరించారు.

యువతిపై లైంగిక దాడి

■ దగ్గరి బంధువే నిందితుడు ■ కేసు నమోదు

సుబేదారి, డిసెంబర్ 27 : యువతికి దగ్గరి బంధువైన యువకుడు లైంగిక దాడి చేసిన ఘటన హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండ గుడిబండల్‌లో నివాసముంటున్న యువతి హనుమకొండలోని బట్టల షాప్‌లో పనిచేస్తున్నది. రోజువారీగా సోమవారం షాపునకు వెళ్లి తిరిగి రాత్రి హనుమకొండ చౌరస్తాలో దిగి ఇంటికి గుడిబండల్‌కు నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో దగ్గరి బంధువు ఎలుకుర్తికి చెందిన కొలిపాక వంశీకృష్ణ బైక్‌పై వచ్చి ఆమెను బెదిరించి బైక్‌పై ఎక్కించుకుని ధర్మసాగర్‌కు తీసుకు వెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున గుడిబండల్‌లోని ఇంటి వద్ద వదిలిపెట్టి పోయాడు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు కిడ్నాప్, లైంగిక దాడి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అభయహస్తాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట, డిసెంబర్ 27: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా అధికారులు వ్యవహరించి అభయహస్తాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచించారు. నర్సంపేటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో అధికారులతో ఆయన సమీక్షించారు. గురువారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తారని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం దొంతి ద్వారకపేటలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ జిల్లా అధ్యక్షుడు గద్ద అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వేటగాళ్లపై విచారణ

ఖానాపురం, డిసెంబర్ 27: పాకాల అభయారణ్యంలో వన్యప్రాణులకు ఉచ్చులు పెట్టి హతమారుస్తున్న వేటగాళ్లపై అటవీ అధికారులు విచారణ చేపట్టారు. గత శనివారం రాత్రి చిలుకమ్మనగర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో కొందరు వేటగాళ్లు పెట్టిన ఉచ్చులకు కణుజు చిక్కుకోవడం, వేటగాళ్లు దాని మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ'లో సోమవారం కథనం ప్రచురితం కావడంతో అటవీ శాఖ అధికారులు వేటగాళ్లను వెతికే పనిలో పడ్డారు. మహబూబాబాద్ డీఎఫ్‌వో ఆదేశాల మేరకు కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు చిలుకమ్మనగర్‌లో రెండు రోజుల నుంచి స్థానికులను విచారిస్తున్నారు. అయితే, గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఉచ్చులు పెట్టి కణుజును హతమార్చినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. త్వరలోనే వేటగాళ్లను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA

I.A.No. 197 of 2021
IN O.S.No. 825 of 2017

Between:
Bommathi Srinivas ...Petitioner/Plaintiffs
And
Talla Prem Kumar ...Respondent/Defendant

NOTICE

To:
(Respondent) Talla Prem Kumar S/o Devadanam, Aged: yrs, Occu: Business, R/o H.No. 13-92, Ambedkarnagar, Hasanparthy Village and Mandal, Hanumakonda District.

Please take notice that the above said petitioner/plaintiff has filed the above petition U/Order XXXIV Rule-5 of C.P.C., to pass a final decree in terms of mortgage preliminary decree, dt: 04-07-2018 for sale for mortgage property for recovery of preliminary decreetal amount. The above application is stands posted to 22-01-2024 at 10.30am for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on 22-01-2024 at 10.30 am with fail, either in person(s) or through an advocate(s), failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT //
Date: 27-12-2023, Hanumakonda.
Sd/- **SYED KHAJA QAMRUDDIN** ADVOCATE, # 1-1-976, Street No.11, Siddartha Nagar, Kazipet, Hanumakonda. Cell: 7659975306

బస్ డిపోల ముట్టడిని జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యవేదిక బాధ్యుడు సంజీవ

ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో యూనియన్ల ఐక్యవేదిక

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుండడంతో రోడ్డున పడిన ఆటోడ్రైవర్లు ఈ నెల 29న చేపట్టనున్న బస్ డిపోల ముట్టడిని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. బుధవారం ఐక్యవేదిక బాధ్యుడు ఈసంపెల్లి సంజీవ అధ్యక్షతన గిర్మాజీపేట గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మీ పథకాన్ని ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తూ 29న ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్ డిపోలను ముట్టడించాలని తీర్మానించారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ల ప్రతినిధులు మడికొండ బాబు, ఎండీ సిరాజ్, వెంకటేశం, బొల్లం సంజీవ, శివప్రసాద్, కొర్లపాటి రమేశ్, మంద శ్రీధర్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, కంచి మనోహర్, కలకోట జయరాం, పూజారి రవి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత కమిషనరేటే లక్ష్యం

వార్షిక నేర సమీక్షలో సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, డిసెంబర్ 27: గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు లేకుండా చేయడమే లక్ష్యమని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. బుధవారం భీమారంలోని శుభం ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ అధికారులతో సీపీ వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని, వృత్తిని దైవంగా భావించి విధుల్లో రాణించాలన్నారు. ప్రజలతో మర్యాదగా ఉండాలని, ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చే బాధితులకు నమ్మకం కలిగేలా తక్షణమే స్పందించాలని సూచించారు. మత్తు పదార్థాల కట్టడికి ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కఠినంగా వ్యవహరించాలన్నారు. భూ కబ్జాలపై నిఘా పెట్టాలని, భూ కబ్జాదారులపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. నేరాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి విజిబుల్ పోలీసింగ్‌తో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 31 రాత్రి పక డ్బందీగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో బందోబస్తు నిర్వహించాలని అన్నారు. ముందుగా పెండింగ్ కేసుల వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించిన అదికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. డీసీపీలు బారీ, రవీందర్, సీతారాం, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

శాయంపేటకు ఎంపీడీవో లేక ఇక్కట్లు

శాయంపేట, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం గురువారం నుంచి చేపట్టే ప్రజాపాలన గ్రామ సభల నిర్వహణలో కీలకంగా వ్యవహరించాల్సిన ఎంపీడీవో శాయంపేటకు లేకపోవడంతో సమస్యలు ఎదురు కానున్నాయి. ఇక్కడ ఎంపీడీవోగా మూడున్నర ఏళ్లు పనిచేసిన ఆమంచి కృష్ణమూర్తి మూడు రోజుల క్రితం బదిలీ అయ్యారు. ఆయన గతంలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ తిరిగి అక్కడికే బదిలీ అయ్యారు. శాయంపేటకు ఆత్మకూరు ఎంపీడీవోను ఇన్‌చార్జిగా నియమించారు. ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణ కోసం ఆయన అక్కడే విధుల్లో ఉండాలి. దీంతో ఇబ్బందులు ఏర్పడనున్నాయి.

పీఏసీఎస్‌లకు తక్కువ వడ్డీతో రుణాలు

డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సుబేదారి, డిసెంబర్ 27: మల్టీపర్పస్ స్కీం కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వనున్నట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ రవీందర్‌రావు అధ్యక్షతన మల్టీసర్వీస్ సెంటర్స్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తక్కువ వడ్డీతో గోదాములు, అగ్రి ఆక్లెట్స్, రైస్‌మిల్లుల నిర్మాణానికి తక్కువ వడ్డీతో నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాలకవర్గాలు పీఏసీఎస్‌లను ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు. బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా..

12 మందికి గాయాలు

ఐనవోలు, డిసెంబర్ 27: ట్రాక్టర్ బోల్తా పడి 12 మంది కూలీలకు గాయాలైన ఘటన వెంకటాపురంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన 12 మంది కూలీలు వ్యవసాయ పని కోసం ట్రాక్టర్‌లో ఉదయం వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తున్న క్రమంలో వెంకటాపురం చెరువు కట్ట పెద్దమ్మ గుడి సమీపంలో టైర్ పంచర్ కావడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో 12 మంది కూలీలకు గాయాలయ్యాయి. వారిని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

దాడి కేసులో ఒకరి రిమాండ్

హసన్‌పర్తి, డిసెంబర్ 27: దాడి కేసులో ఒకరిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు హసన్‌పర్తి సీఐ తెలిపారు. మండలంలోని సుబ్బయ్యపల్లికి చెందిన పుట్ట శ్రీను, అతడి సోదరుడు పుట్ట రవి మధ్య రెండు రోజుల క్రితం భూమి విషయంలో గొడవ జరిగింది. కోపంతో రవి తన సోదరుడు శ్రీనుపై చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, రవిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

ప్రత్యేక అధికారుల నియామకం

వరంగల్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): వరంగల్ జిల్లాలో ప్రజాపాలన సభల నిర్వహణకు మండలాలకు ప్రత్యేక అధికారులను కలెక్టర్ ప్రావీణ్య నియమించారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి బాలకృష్ణ చెన్నారావుపేటకు, ఉద్యానశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు దుగ్గొండికి, జిల్లా ఆడిట్ అధికారి దేవేందర్ గీసుగొండకు, డెయిరీ డీడీ ప్రదీప్ ఖానాపురానికి, డీఎస్‌సీడీవో భాగ్యలక్ష్మి నల్లబెల్లికి, సీపీవో జీవరత్నం నర్సంపేటకు, డీఏవో ఉషాదయాళ్ నెక్కొండకు, జిల్లా సహకార అధికారి బీ సంజీవరెడ్డి పర్వతగిరికి, మత్స్య శాఖ జిల్లా అధికారి పీ నరేశ్‌కుమార్ రాయపర్తికి, గనుల శాఖ ఏడీ రవీందర్ సంగెంకు, వర్ధన్నపేట ఏడీఏ సురేశ్ వర్ధన్నపేటకు, బీసీ అభివృద్ధి జిల్లా అధికారి పుష్పలీల ఖిలా వరంగల్‌కు, పరిశ్రమల శాఖ జిల్లా అధికారి నర్సింహమూర్తి వరంగల్ మండల స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ పర్యవేక్షణ, రోజూ మండల ప్రత్యేక అధికారులు, గ్రామ, వార్డు సభల బృందాల నుంచి నివేదికల సేకరణకు డీఆర్‌డీవో ఎం సంపత్‌రావు, జడ్పీ సీఈవో రాజారావు, జిల్లా పంచాయతీ అధికారి కల్పనను నోడల్ అధికారులుగా కలెక్టర్ నియమించారు.

హనుమకొండ జిల్లా మండల స్పెషల్ ఆఫీసర్లు

హనుమకొండ, డిసెంబర్ 27: జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మండల ప్రత్యేక అధికారులను నియమించారు. భీమదేవరపల్లికి అడిషనల్ డీఆర్‌డీవో ఎ.శ్రీనివాసరావు (సెల్ నంబర్ 7569349639), వేలేరుకు కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రమేశ్‌బాబు (9492555270), ఎల్కతుర్తికి మైన్స్ శాఖ ఏడీ నర్సిరెడ్డి (8639718177), కమలాపూర్‌కు డీపీవో వీ జగదీశ్వర్ (9912289293), హసన్‌పర్తికి పీఆర్ ఈఈ జీ శంకరయ్య (9441116373), ధర్మసాగర్‌కు గ్రౌండ్‌వాటర్ డీడీ శ్రీనివాసరావు (9154118703), ఐనవోలుకు డీసీవో జీ నాగేశ్వర్‌రావు (99514501 16), ఆత్మకూర్‌కు టూబీహెచ్‌కే నోడల్ ఆఫీసర్ రాజేందర్ (7799723055), దామెరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత (8106990917), శాయంపేటకు ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్ (9640908877), పరకాలకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి (7288994448), నడికూడకు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ (7337396426), జీడబ్ల్యూఎంసీ (హనుమకొండ, కాజీపేట)కు డిప్యూటీ కమిషనర్ రవీందర్ (9701999649)లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

అశ్రు నయనాలతో 'సిద్ధాంతి' అంతిమ యాత్ర

అనంత మల్లయ్యకు సోమిడి శ్మశానవాటికలో అంత్యక్రియలు

అనంత మల్లయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాజీపేట, డిసెంబర్ 27: భద్రకాళీ దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి, కాజీపేట శ్వేతార్క మూల గణపతి వ్యవస్థాపకుడు, విద్వత్ సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖ పంచాంగకర్త అయినవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి అంత్యక్రియలు అశేష జనం అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. అనారోగ్యంతో హైదరాబాద్‌లో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం ఆయన శివైక్యమైన సంగతి తెలిసిందే. బుధవారం ఆయన అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. అంతిమయాత్ర కాజీపేటలోని స్వగృహం నుంచి సోమిడి హిందూ శ్మశాన వాటిక వరకు కొనసాగింది. సిద్ధాంతిని చివరి చూపు చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. హైదరాబాద్ నుంచి వచ్చిన గంగు సత్యనారాయణశర్మ, ఆకెళ్ల జయకృష్ణశర్మ పర్యవేక్షణలో గణేశ్‌శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు బ్రాహ్మణ సంప్రదాయ పద్ధతిలో అంతిమ కార్యక్రమాలు నిర్వహించారు. దహన సంస్కారాలు సిద్ధాంతి పెద్ద కుమారుడు ఐనవోలు రాధాకృష్ణ శర్మ నిర్వహించారు.

'సిద్ధాంతి'కి పలువురి నివాళులు

ఐనవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి స్వగృహంలో ఆయన భౌతికాయాన్ని బుధవారం పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌శర్మ, భద్రకాళి, వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు శేషుశర్మ, గంగు ఉపేందర్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి–సుజాత దంపతులు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి సందర్శించి, పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

హసన్‌పర్తి, డిసెంబర్ 27: మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముచ్చర్లలో జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. ముచ్చర్లకు చెందిన మట్టెడ సందీప్(32) కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి పదేళ్ల క్రితం తన మేనమామ కూతురితో వివాహమైంది. కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం సందీప్ తన భార్యను ఇంటికి తీసుకొచ్చాడు. మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరగడంతో మనస్తాపం చెందిన సందీప్ రాత్రి 2 గంటలకు ఇంటిముందు ఉన్న జామ చెట్టుకు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అబ్బురపరిచే రోబోటిక్ లైవ్ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్‌లోని రోబోటిక్ లైవ్ బర్డ్స్

పోచమ్మమైదాన్, డిసెంబర్ 27: వరంగల్ ఇస్లామియా కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ రోబోటిక్–లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్ అందరిని అబ్బురపరుస్తుంది. నగరంలో తొలిసారిగా పర్యావరణ పరిరక్షణకు దోహద పడే ఎక్సాటిక్ లైవ్ బర్డ్స్, రోబోటిక్ పక్షులు, జంతువుల ప్రదర్శన, మనదేశంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే రకరకాల వస్తువుల ప్రదర్శన, చిన్నారులను ఆనందింపచేసే క్రీడా పరికరాలు ఆకుట్టుకున్నాయి. నగర ప్రజల మానసిక ఉల్లాసం, ఉత్సాహం పొందటానికి పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు అస్లాం తెలిపారు. క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భంగా అందరూ ఆనందంగా తిలకించడానికి ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు ఈ ఎగ్జిబిషన్ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

బ్యాడ్మింటన్‌లో జేఎన్ఐఎస్ చాంపియన్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 27: ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో జేఎన్ఐఎస్ హనుమకొండ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. జీడబ్ల్యూఎంసీ పరిధి 35 నుంచి 60 ఏండ్లలోపు జిల్లా పురుషుల బ్యాడ్మింటన్‌లో వివిధ ఈవెంట్లలో 11 స్థానాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొంది షీల్డ్స్ అందుకుంది. విజేతలైన క్రీడాకారులను బుధవారం హనుమకొండ జేఎన్ఎస్‌లో టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రభాకర్‌రెడ్డి, కామద్రి పవన్, గడ్డం కేశవమూర్తి, తమ్మడపల్లి రాజు, వేణు, పోరిక విజయ్‌కుమార్, కే శ్రీనివాస్, బాలకృష్ణ, సుధాకర్, మహేందర్, కృష్ణ, ప్రభాకర్‌రావు, డాక్టర్ రవికుమార్, సంపత్, రాజు, జూనియర్ కోచ్ డాక్టర్ శ్రీధర్, శశి, మధు పాల్గొన్నారు.

స్టేట్ నెట్‌బాల్ జూనియర్ జట్టు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 27: ఈనెల 30 నుంచి జనవరి 2వ వరకు నల్గొండ జిల్లాలో జరిగే 6వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే బాలబాలికల ఎంపికలు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో బుధవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బిన్నీ లక్ష్మణ్, నెట్‌బాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల సృజన్ కాంత్, ప్రధాన కార్యదర్శి సూర్యారావు, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లిల్లీ ఫ్లోరెన్స్, ఉపాధ్యక్షులు జూలూరి రంజిత్‌గౌడ్, కార్తీక్ సింగ్, రంజిత్, సాజిద్ పాషా, ఫయాజ్, అల్తాఫ్, హసన్, కోచ్‌లు వెంకటేశ్, రాకేశ్, అఖిల్, రఘు, రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రజినీకుమార్‌ను సన్మానిస్తున్న అరూరి రమేశ్

రజినీకుమార్‌కు అరూరి సన్మానం

హసన్‌పర్తి, డిసెంబర్ 27: కేయూ తెలుగు విభాగంలో డాక్టరేట్(పీహెచ్‌డీ) సాధించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్‌ను మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ బుధవారం హసన్‌పర్తిలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, హసన్‌పర్తికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గిన్నారపు రవీందర్ తల్లి ఇటీవల మృతి చెందగా, సీతంపేటలో బాధిత కుటుంబాన్ని అరూరి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జక్కు రమేశ్, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, శంకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, యూత్ మండల అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, పిట్టల కుమారస్వామి, సర్పంచ్ శరత్, గ్రామ అధ్యక్షుడు సమ్మయ్య, సాయిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

గీసుగొండ, డిసెంబర్ 27: మండలంలోని శాయంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మంత రాజయ్య కాలికి గాయం కాగా బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఊకల్‌కు చెందిన మొగసాని రమేశ్ రైలు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కొల్పుల కట్టయ్య, దాడి రాజు, రడం శ్రీధర్, ధనుంజయ, గోదాసి చిన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

యశ్వంత్ (ఫైల్)

సుబేదారి, డిసెంబర్ 27: హనుమకొండ బొక్కలగడ్డ మాస్టర్జీ స్కూల్ విద్యార్థి దేశిని యశ్వంత్ బుధవారం అదృశ్యమయ్యాడు. 7వ తరగతి చదువుతున్న అతడు స్కూల్‌కు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. పేరెంట్స్ వాకబు చేసినా ఆచూకీ తెలియలేదు. దీంతో రాత్రి హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలుడి తండ్రి రాంబాబును పోలీసులు, స్కూల్ మేనేజ్‌మెంట్ వివరాలు అడిగి తెలుసుకుని, ఆచూకీ కోసం సీసీ కెమెరాలు పరిశీలించే పనిలో ఉన్నారు. కుమారుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మార్కెట్ కార్యదర్శి బాధ్యతల స్వీకరణ

కాశీబుగ్గ, డిసెంబర్ 27: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా క్యారం సంగ య్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయనను ఉద్యోగుల సం ఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, చాంబర్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జన్ను భాస్